RNI: TELTEL12215
https://youtube.com/@UstudioTV
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com




RANGAREDDY, EDITION : 01, VOLUME :168 EDITOR: CHERUKU UPENDAR, DATE : THURSDAY 02 NOVEMBER 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 168 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : గురువారం 02 నవంబర్ 2023 పేజీలు : 4 వెల : 5/-

# దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు

## సత్తుపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



**ఖమ్మం- ప్రభాత సూర్యుడు :** దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్షాలపై విరుచుక పడ్డారు.ఇవాళ పెడబొబ్బలు పెట్టే మూడు రంగుల జెండాలు, ఎర్రెర్ర జెండాలు, పచ్చ పచ్చ జెండాలు.. ఏం చేశారండీ. ఒక్క సారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలి అని కేసీఆర్ సూచించారు. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్పా వారి గురించి ఆలోచించలేదు. దళితులకు అరచేతికి బెల్లం పెడుతా.. చక్కెర, చాకెట్లు ఇస్తానని చెప్పి అప్పటికప్పుడు ఎన్నికల ముందు మురిపించారు. మోసం చేశారు.

మిగతా 2లో



## మహారాష్ట్ర బీడ్ జిల్లాలో

# 144 సెక్షన్ .. 49 మంది అరెస్ట్

**ముంబయి - ప్రభాత సూర్యుడు:** మహారాష్ట్రంలోని బీడ్ జిల్లాలో మరాఠా కోటా ఉద్యమం మరింత తీవ్రమైంది. దీంతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించినట్లుబీడ్ ఎస్పి నంద్ కుమార్ ఠాకూర్ మంగళవారం తెలిపారు. హింసాత్మక ఘటనలకు సంబంధించి 49 మందిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అదనపు బలగాలను మోహరించామని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉందని వెల్లడించారు. ఒబిసి కేటగిరీ కింద ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యలో రిజర్వేషన్లు కల్పించాలంటూ మరాఠా కమ్యూనిటీ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతోంది. ఈ ఉద్యమానికి నేతృత్వం వహిస్తున్న మనోజ్ జరంగే గత వారం రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు. సోమవారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఉద్యమకారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి షిండేపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జరంగే ఆరోగ్యం క్షీణిస్తున్నా ముఖ్యమంత్రి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.

మిగతా 2లో




## బీజేపీ, బీఆర్ఎస్‌లు

# ఎంఐఎంకు ఏటీఎంలు

**హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు**

కులమతాల మధ్య చిచ్చుపెట్టే పార్టీ బీజేపీ అని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. బీజేపీ భారతీయులను విచ్ఛిన్నం చేసేలా కుట్రలు చేస్తుంటే, తమ పార్టీ దేశాన్ని ఏకం చేస్తూ ప్రజలకు ప్రేమను పంచుతున్నదని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఈ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య జరుగుతున్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీకి బీజేపీ, ఎంఐఎం పార్టీలు బీ టీమ్‌గా పనిచేస్తున్నాయని, ఎన్నికల అనంతరం వారందరూ ఒకటవుతారని అన్నారు. దీనికి నిదర్శనం పదేండ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సీఎం కేసీఆర్ ఇచ్చిన మద్దతేనని గుర్తుచేశారు. బీఆర్ఎస్, బీజేపీలు ఎంఐఎం పార్టీకి ఏటీఎం లాంటోరని వ్యాఖ్యానించారు. రెండు శాతం ఓట్లే లేనివారు రాష్ట్రంలో ఓబీసీని సీఎంను

మిగతా 2లో



## చంద్రబాబు మధ్యంతర బెయిల్, సీఐడీ

# అనుబంధ పిటిషన్‌పై 3న తీర్పు

**అమరావతి - ప్రభాత సూర్యుడు:** టిడిపి అధినేత చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ నేపథ్యంలో మరిన్ని షరతులు విధించాలని కోరుతూ ఏపీ సీఐడీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ముగిసింది. ఇరు వైపులా వాదనలు విన్న ధర్మాసనం నవంబరు 3న తీర్పు వెలువరించనున్నట్టు తెలిపింది."కోర్టు

మిగతా 2లో

## పటాన్‌చెరు నియోజకవర్గంలో...

# కాషాయ జెండా రెపరెపలాడిస్తా..!



### పటాన్‌చెరు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి నందీశ్వర్ గౌడ్

- రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు ఖాయం
- బీసీ ముఖ్యమంత్రి కావడం పక్క
- మియాపూర్-త్రిబుల్ ఐటీ వరకు మెట్రో రైలును పొడిగిస్తా
- ఇండ్లు లేని పేదలకు పక్కా ఇండ్లు నిర్మిస్తా
- పరిశ్రమలలో స్థానికులకు కూడా ఉద్యోగ అవకాశాలు
- అక్రమ భూదందాలపై న్యాయ విచారణ జరిపిస్తా



**పటాన్ చెరు- ప్రభాత సూర్యుడు**

**ఇప్పటికే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో 52 మందితో బీజేపీ తొలి జాబితా విడుదల చేసింది. ఆ తర్వాత రెండో విడతలో మహబూబ్ నగర్ ఒకే ఒక్క స్థానాన్ని అనౌన్స్ చేసింది. మిగిలిన స్థానాలకు మూడో లిస్ట్‌ను బిజెపి అధిష్ఠానం రేపో,మాపో ప్రకటించనుంది. అభ్యర్థులను ప్రకటించని స్థానాలకు టికెట్ ఆశిస్తున్న ఆశావాహులు, తెలంగాణకు చెందిన పలువురు నేతలు ఢిల్లీ పెద్దల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పటాన్‌చెరు నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా టికెట్ దక్కించుకొని, బరిలో ఉన్న నందీశ్వర్ గౌడ్ 'ప్రభాత సూర్యుడు'తో మాట్లాడారు.**

వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచి పటాన్ చెరు నియోజకవర్గంలో కాషాయ జెండాను ఎగరేసి బిజెపి సత్తా చాటుతానని పటాన్ చెరు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి నందీశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గతంలో పటాన్చెరు ఎమ్మెల్యేగా ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించానని ప్రజలు మళ్లీ నన్ను ఎమ్మెల్యేగా చూడాలని మెజారిటీ ప్రజలు కోరుకుంటున్నట్లు నందీశ్వర్ గౌడ్ అన్నారు. తన గెలుపును ఏ శక్తి ఆపలేదని, త్వరలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్రమంత్రి అమిత్ షాలు బిజెపి విజయభేరి సభలకు రానున్నారని తెలిపారు. మినీ భారత్ అయిన పటాన్చెరువు నియోజకవర్గంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చి స్థిరపడ్డ 50 వేల ఓటర్లు బిజెపి వైపే ఉన్నారని అన్నారు. తన గౌడ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లే కాకుండా, స్వచ్ఛందంగా నూతన బిజెపి సభ్యత్వం తీసుకున్న దాదాపు 50 వేల పైచిలుకు ఓటర్లు అదనంగా ఉన్నారని, వారందరూ ఏకతాటిపై నిలబడి తనను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని గుమ్మడిదల, పటాన్చెరు పట్టణం, ఇస్నాపూర్, అమీన్పూర్, ముత్తంగి, పాశం మైలారం, అశోక్ నగర్, బీహెచ్ఈఎల్, బీడీఎల్, ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ, బొల్లారం ఇండస్ట్రియల్, ఎమ్ఐజి, హెచ్ఐజి, తెల్లాపూర్, కొల్లూర్, ఉస్మాన్ నగర్, రామచంద్రపురం, జిన్నారం తదితర ప్రాంతాలలో నివాసం ఉంటున్న పాత, కొత్త ఓటర్లు తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని బలంగా కోరుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో బిజెపి పార్టీ శ్రేణులలో కొంత గ్యాప్ ఉన్నప్పటికీ..తనతో పాటు రాష్ట్ర పార్టీ పెద్దలను కలుపుకొని పార్టీ శ్రేణులకు కొత్త ఉత్సాహం నింపుతామని అన్నారు. తనే స్వయంగా గడపగడపకు వెళ్లి అందరిని కలిసి అందరి మద్దతును కూడగట్టుకుంటానని, అందరి మద్దతుతో తన గెలుపు ఖాయమని అన్నారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పటాన్చెరు జాతీయ రహదారి లింగంపల్లి నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు అప్పటి ముఖ్యమంత్రి రోశయ్యను ఒప్పించి దారి పొడుగునా సెంట్రల్ లైటింగ్ సిస్టం వేయించిన విషయము పట్టణ ప్రజలు ఇప్పటికీ వంర్చి పోలేదని మర్చిపోలేదని అన్నారు.

**అక్రమ భూదందాలను ఎండగడతా**

రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉంటూ ఎంతో అవినీతి పాలను కొనసాగిస్తూ, కుటుంబ పాలన చేస్తూ, భూ కబ్జాలకు పాల్పడుతూ స్థానిక పారిశ్రామిక యజమానులను బెదిరిస్తూ, వందల కోట్ల రూపాయలు పోగు చేసుకున్న గూడెం మహిపాల్ రెడ్డి ఓటమి పాలు కావడం తథ్యమని అన్నారు. తాజాగా 200 కోట్ల విలువ చేసే రామాలయ భూము లపై కన్నేసిన మహిపాల్ రెడ్డి, మంత్రి హరీష్ రావుతో చేతులు కలిపి అట్టి భూములను బడా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పచెప్పి కోట్ల రూపాయలను కొల్లగొట్టాలనే ప్రయత్నాన్ని బిజెపి అడ్డుకట్ట వేసి రామాలయ ఆలయ భూములను కాపాడమని అన్నారు. అమీన్పూర్ మండల ఐలాపూర్ గ్రామంలో నివాసముంటున్న 500 మంది కుటుంబాల ఇండ్లను రాత్రికి రాత్రే కూలగొట్టి వారిని రోడ్డున పడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ భూదందాలు నిర్వహించిన మహిపాల్ రెడ్డిని ఎండగడతామని, ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

**పేదలకు పక్కా ఇండ్లు, స్థానికులకు ఉద్యోగ అవకాశాలు**

భారతీయ జనతా పార్టీ నాయకత్వం తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రిని చేస్తామని చెప్పడంతోనే తన గెలుపు ఖాయమైందనే సంతోషం వ్యక్తం చేశారు.



మెట్రో రైలు మియాపూర్ నుంచి త్రిబుల్ ఐటీ వరకు పొడిగించాలని ప్రధాన ఎజెండాతో ముందుకు సాగుతున్నానని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉంది కనుక మెట్రోను పొడిగించడం పెద్ద కష్టమేమి కాదని అన్నారు. బొల్లారం, జిన్నారం, గుమ్మడిదల, రామచంద్రాపురం, అమీన్పూర్, పటాన్చెరు ప్రాంతాలలోని ఇల్లు లేని వారికి ప్రభుత్వంతో కొట్లాడి డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించడానికి కృషి చేస్తానని అన్నారు. పటాన్ చెరువు పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమలలో స్థానికేతరులకే కాకుండా, స్థానికులకు కూడా ఉద్యోగ అవకాశాలను కల్పించేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ప్రభుత్వాలని ఏర్పాటు చేసే అవకాశం ఇచ్చారని, ఈసారి బిజెపిని గెలిపించి అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు అవకాశం కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో బిజెపిని ఆదరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పెద్దమ్మ తల్లి దీవెనలు తనకు ఉన్నాయని అమ్మవారి ఆశీస్సులతో పటాన్ చెరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.

## మహారాష్ట్ర బీడ్ జిల్లాలో
# 144 సెక్షన్ .. 49 మంది అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారు. జిల్లాలోని మజల్గావ్ మునిసిపల్ భవనం మొదటి అంతస్తుకు ఆందోళనకారులు నిప్పంటించినట్లు పోలీసులు తెలిపారు. జరంగే దీక్షపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎన్‌సిపి ఎమ్మెల్యే ప్రకాష్ సోలంకి నివాసంపై దాడి చేశారు. ఆయన నివాసం ఎదుట పార్క్ చేసిన వాహనాలకు ఆందోళనకారులు నిప్పు పెట్టారు. మరో ఎన్‌సిపి ఎమ్మెల్యే సందీప్ క్షీరసాగర నివాస ప్రాంగణంలోకి, కార్యాలయంలోకి ఆందోళన కారులు దూసుకెళ్లారు. రాష్ట్ర మాజీ మంత్రి జయదత్ నివాసంపై రాళ్లదాడికి పాల్పడ్డారు.

## చంద్రబాబు మధ్యంతర బెయిల్, సీఐడీ
# అనుబంధ పిటిషన్‌పై 3న తీర్పు

(మొదటిపేజీ తరువాయి)

ఆదేశాలను ఎక్కడా అతిక్రమించలేదు. చంద్రబాబు మాట్లాడటం అనేది ఆయన ప్రాథమిక హక్కులలో భాగమే తప్ప అతిక్రమణ కాదు. జైలు శిక్ష పడిన వారికి కూడా మీడియాతో మాట్లాడే అవకాశం గతంలో కోర్టులు కల్పించాయి. సీఐడీ చెబుతున్న షరతులు ఆయన హక్కులు హరించే విధంగా ఉన్నాయి. కేసు దర్యాప్తుపై ఎటువంటి ప్రభావం చూపుతుందో సీఐడీ అధికారులు చెప్పలేకపోతున్నారు" అని చంద్రబాబు తరఫు న్యాయవాదులు వాదించారు.జైలు నుంచి బయటకు వచ్చిన తర్వాత చంద్రబాబు మీడియాతో మాట్లాడారంటూ వీడియో క్లిప్పింగ్స్‌ను సీఐడీ తరఫు న్యాయవాది కోర్టుకు అందజేశారు. కోర్డు ఆర్డర్ ఉన్న తర్వాత కూడా మీడియాతో మాట్లాడారని ధర్మాసనం దఅష్టికి తెచ్చారు. ర్యాలీలు నిర్వహించ వద్దని కోర్టు ఆదేశాలు ఉన్నా...రాజమహేంద్రవరం నుంచి 13 గంటల పాటు ర్యాలీగా విజయవాడకు వచ్చారని కోర్టుకు తెలిపారు.

# బీఆర్ఎస్ గెలుపులో దివ్యాంగులదే ప్రధాన పాత్ర

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల- ప్రభాత సూర్యుడు

బీఆర్ఎస్ గెలుపులో దివ్యాంగులదే ప్రధాన పాత్ర అని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో జగిత్యాల నియోజకవర్గ స్థాయి దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ, జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్, మాజీ మంత్రి రాజేశంగౌడ్, తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కోఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మెన్ వాసుదేవరెడ్డి, జడ్పీ చేర్‌పర్సన్ దావ వసంత సురేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్. రమణ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా దివ్యాంగులకు రూ. 4 వేల పెన్షన్ అందిస్తున్న సర్కారు కేసీఆర్ సర్కారని, వచ్చే ప్రభుత్వంలో దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 6 వేలకు పెంచుతామని ప్రకటించిన దమ్మున్న సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు సన్నబియ్యం, రూ. 400కే సిలిండర్ అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టామన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో వంద సీట్ల గెలుపులో దివ్యాంగులదే కీలక పాత్ర అని, ఈవిఎంలలో కారు గుర్తును పోలిన ఇతర గుర్తుల విషయంలో జాగ్రత్త వహించాలని, కారు గుర్తును గుర్తించి ఓటు వేసి డా. సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాజకీయాల్లోకి రాకముందే రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్, ఐఎంఎ వంటి సంస్థల ఆద్వర్యంలో సేవలందించానని, అందరూ సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని చెబుతారని, కాని నేను 30ఏండ్లు ప్రజలకు సేవ చేసిన తర్వాతనే రాజకీయాల్లోకి వచ్చానన్నారు.సేవా తోనే బి అర్ ఎస్ టికెట్ వచ్చినదని, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించే అవకాశాన్ని జగిత్యాల నియోజకవర్గ ప్రజలు అందించడం వరమన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అనునిత్యం నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక చర్యలు చేపట్టానన్నారు. పేదలకు సేవ చేసే వారే నిజమైన సేవకులని, రైతు బంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా, దివ్యాంగులు, బీడీ,ఒంటరి మహిళలకు పింఛన్‌లు, గురుకులాలు, మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల ఆత్మబంధువుగా మారాడన్నారు. సీఎం కేసీఆర్ అంటేనే ఒక భరోసా అన్నారు. రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతులకు సీఎం కేసీఆర్ రైతు బంధు ఇస్తుంటే ఈ పథకాన్ని కాపీ కొట్టిన మోదీ సర్కారు రాష్ట్రంలో 30లక్షల మందికి సైతం కిసాన్ సమ్మాన్ నిధిని అందచేయడం లేదన్నారు. 77 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, బీజేపీలు తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న పెన్షన్‌ను చెయ్యి గుర్తు, పువ్వు గుర్తు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వని వారు తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎలా ఇస్తారని ప్రజలు నిలదీస్తున్నారన్నారు. కాంగ్రెస్లో సీఎం ఎవరో తెలియదు...పథకాలు ఎవరిస్తరో తెల్వదని, లేచినప్పటి నుండి మొదలు పడుకునే వరకు కాంగ్రెస్, బీజేపీలు మాట్లాడేవన్నీ అబద్దాలేనన్నారు. కాంగ్రెస్ బీజేపీ వాల్లు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. ఆడబిడ్డల పెండ్లికి లక్షతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ నాయకులు ఎవరూ చెప్పకున్నా ఇక్కడ మాత్రం జీవన్ రెడ్డి తులం బంగారం ఇస్తామంటూ ప్రచారం చేస్తుండని, ఆయన జేబులో నుండి ఇస్తాడా...రాజకీయాల్లో పైసా సంపాదించలేదని చెబుతున్న జీవన్ రెడ్డి మాటలు చూస్తే అనుమానం కలుగుతుందన్నారు. రానున్న ప్రభుత్వంలో రాష్ట్రంలోని 94లక్షల మంది కుటుంబాలకు సన్నబియ్యం అందిస్తామని, ప్రతి మహిళకు రూ. 3వేల పెన్షన్, ప్రతి బీద వానికి కేసీఆర్ బీమా పథకం ద్వారా రూ. 5లక్షల బీమాను చేస్తామన్నారు. దివ్యాంగులు అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, నియోజకవర్గంలోని 5వేల దివ్యాంగ కుటుంబాల వారు తనను ఆశీర్వదించి గెలిపించాలన్నారు.

# దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)

దశాబ్దాల తరబడి ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. వాళ్ల నిజమైన శ్రేయస్సు గురించి ఆలోచించలేదు. వాళ్లను మనషులుగా గుర్తించలేదు అని కేసీఆర్ పేర్కొన్నారు.దళితబంధు పుట్టించిన మొగోడు ఎవరండి ఈ దేశంలో.. కేసీఆర్ అనేటోడు రాకముందు దళిత బంధు ఈ దేశంలో ఉండేనా..? అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. దళితబంధు పెట్టమని ఎవరన్నా అడిగారా..? ఎవడన్న ఈ మొగోళ్లు ధర్నా చేసిండ్రా. దరఖాస్తు పెట్టిండ్రా.. మరి ఎవడు పెట్టిండు. ఎందుకు పెట్టాము. దయచేసి ఆలోచన చేయాలి అని కేసీఆర్ ప్రజలకు సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఊరికే అల్లాటప్పాగా ఓట్ల ముందు పెట్టలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. దళితబంధు పెట్టినప్పుడు ఎన్నికలు లేవు. నన్ను ఎవరూ అడగలేదు. అదో పెద్ద విషాదగాధ. మన దేశానికే మాయని మచ్చ. యావత్ భారత సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి. 75 ఏండ్ల కింద స్వాతంత్ర్యం వస్తే నాడు దళితుల పరిస్థితి బాగా లేదు. యుగయుగాలు, తరతరాల నుంచి అణిచివేతకు, విక్షకకు గురయ్యారు. ఊరి నుంచి వెలివాడల్లో ఉన్నారు. అంటరాని వారు అని నిందలకు గురయ్యారు. మహాకవి జాషువా బాధపడి గాయపడి కావ్యాలు రాశారు. దళిత జాతి ఎందుకు అలా ఉండాలి. వాళ్లు మనషులు కారా.? మనలాగా పుట్టలేదా..? సాటి మానవులు కారా.? అని కేసీఆర్ నిలదీశారు.

**ప్రధాని సొంత రాష్ట్రంలో దళితులపై దాడులు..**

ఇవాళ ఉత్తర భారతదేశంలో దళితుల మీద రోజు దాడులే అని కేసీఆర్ గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో చాలా భయంకరమైన దాడులు జరుగుతున్నాయి. మహిళల మీద మానభంగాలు జరుగుతున్నాయి. ఏంది ఈ వివక్ష, ఏంది ఈ దురాగతం. ఇది ప్రజాస్వామ్య దేశమా..? అరాచకమా..? దీన్నంతనటిని క్రోడికరించి, ఆలోచించి, ఇవాళ ముఖ్యమంత్రి అయినా తర్వాత కాదు.. నేను సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పిడికెడు మంది కార్యకర్తలతో దళిత చైతన్య జ్యోతి అని పెట్టుకుని కొన్ని కార్యక్రమాలు చేశాం. ఈ రోజు దళితబంధుకు కూడా అదే స్ఫూర్తి అని కేసీఆర్ పేర్కొన్నారు.

**దళితుల ఓట్ల కోసం కాదు..**

మొదటి టర్మ్ తర్వాత రెండో టర్మ్‌లోకి వచ్చిన తర్వాత ఆదాయం మెరుగుపడ్డాక.. దళితబంధు అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. మీరందరూ చూస్తున్నారు ప్రభుత్వ వైఖరి. ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టని స్కీంలే చాలా ఉన్నాయి. పది రెట్లు చాలా ఎక్కువ చేశాం. ఎప్పటికప్పుడు ఏది అవసరమో పెట్టుకుంటూ ముందుకు పోయాం. పది ఓట్లు రావాలి.. ఈ ఎన్నిక గడవాలి.. ఈ పూట గడవాలి.. అనే కిరికిరి రాజకీయాలు చేయలేదు. ఎందుకంటే మేం తెలంగాణ తెచ్చినవాళ్లం. మాకు బాధ్యత ఉంది. నూటికి నూరు శాతం బాగు చేయాలని. చిల్లర రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా బ్రహ్మాండంగా బాగు చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాం. దళిత ఓట్ల కోసం చిల్లర రాజకీయలు చేసే వాళ్లం అయితే.. మొదటి టర్మ్ ఎండింగ్‌లో, సెకండ్ టర్మ్ ప్రారంభంలో పెట్టేవాళ్లం. మురిపించేవాళ్లం అయితే సెకండ్ టర్మ్ ఆటోమేటిక్‌గా, స్వాభావికంగా గెలిచిన తర్వాత దళిత వర్గాల గురించి ఏదైనా మొదలుపెట్టాలని దళితబంధు మొదలుపెట్టామని కేసీఆర్ స్పష్టం చేశారు.

**సత్తుపల్లి ప్రజలు ఆలోచన శక్తి ఉన్న ప్రజలు..**

సత్తుపల్లి చైతన్యం ఉన్నటువంటి ప్రాంతం అని కేసీఆర్ ప్రశంసించారు. ఆలోచన శక్తి ఉన్న ప్రజలు. మీతో ఒకటే మాట మనవి చేస్తున్నా.. ఎన్నికలు వస్తాయి, పోతాయి. పుయ్య మల్లయ్య గెలుస్తనే ఉంటరు. అది పెద్ద విషయం కానే కాదు. ఎవరు కాదన్నా అవున్నన్నా ఎవరో ఒకరు గెలుస్తరు. ఆలోచన చేయాలి. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులను కూడా చూడాలి. వారి చరిత్ర తెలుసుకోవాలి. వీరిని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుంది. వీరి వెనుకాల ఉన్న పార్టీ చరిత్ర, దృక్పథం ప్రజల గురించి ఏం ఆలోచిస్తుందో తెలుసుకోవాలి. ఎవరో చెప్పారని ఓటు వేయడం కాదు. కులం వాడు నిలబడ్డాడని ఓటు వేయకూడదు. సొంత విచక్షణతో నిజనిజాల గురించి నిలబడి ఆలోచించి ఓటు వేయరో అప్పటి వరకు ప్రజాస్వామ్య పరిణితి రాదు. అలా ఆలోచించి ఓటు వేసిన దేశాల్లో బ్రహ్మాండమైన ఫలితాలు వస్తున్నాయి. ఆ చైతన్యం మన దేశంలో కూడా రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎంఐఎంకు ఏటీఎంలు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తామనడం హాస్యాస్పదమన్నారు. రాష్ట్రంలో ఆ మూడు పార్టీలు ఒక్కటై ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. రాష్ట్ర ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి, 2024లో కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఓబిసీల కుల గణనను చేపడతామని అన్నారు. ఓబీసీల కులగణనతోనే ఆర్థిక సంక్షేమ వికాసానికి పునాది ఏర్పడుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కల్వకుర్తి, జడ్చర్ల, మహబూబ్‌నగర్, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో జరిగిన సభల్లో రాహుల్‌గాంధీ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ధరణి వల్ల దాదాపు 20 లక్షల మంది రైతులు నష్టపోయారని, ధరణీ వల్ల కేసీఆర్ కుటుంబానికి తప్ప మరెవ్వరికీ లాభం జరగలేదని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ ఏర్పడితే మేలు జరుగుతుందని ప్రజలందరూ ఎన్నో కలలుగన్నారని, వారి కలలను కేసీఆర్ కుటుంబం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను పెంచుకుంటూ పోయి చివరకు రూ.లక్ష కోట్లు ఖర్చు చేశారని, ఇప్పుడు ఆ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోవడం, నీరు ఉబికి రావడం లాంటి సమస్యలు బయటపడుతున్నాయన్నారు. ఇందిరాగాంధీ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచితే కేసీఆర్ మాత్రం ధరణి పేరుతో వాటిని లాక్కొని పేదలను రోడ్డున పడేశారని విమర్శించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తే మరునాడే ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్ టాక్స్ అధికారులు దాడులు చేస్తారని, కానీ రాష్ట్ర సీఎంపై ఇప్పటివరకు అలాంటి దాడులు ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. తనపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు 20 కేసులను అక్రమంగా బనాయించిందని, చివరకు నా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దుచేసి ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు కూడా గుంజుకుందన్నారు. మోడీ తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడబోనన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇస్రో సంస్థను బలోపేతం చేస్తే, తామే చేశామని మోడీ చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం కారు పంచరయిందని, ఈ ఎన్నికల్లో కేసీఆర్ కుటుంబాన్ని ఇంటికి పంపించడానికి తెలంగాణ ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని అన్నారు. ప్రజల సమస్యలను విస్మరించి అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు. సభల్లో పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకులు భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్ రెడ్డి, మల్లు రవి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి జరుగలేదా!

## కామారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీజేపి పార్టీ నేతలపై మండిపడ్డ కేటీఆర్

**కామారెడ్డి - ప్రభాత సూర్యుడు:** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదంటున్న కాంగ్రెస్, బీజేపి పార్టీ నేతలపై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 55 ఏళ్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందని నిలదీశారు. బుధవారం కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్నూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో జరిగిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు.సభలో మంత్రి ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'కామారెడ్డిలో రోడ్లు, తాగునీళ్లు, సాగునీళ్ల గురించి షబ్బీర్ అలీ మాట్లాడుతున్నడు. అంతకుముందు 55 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఏం అభివృద్ధి చేసింది. కేసీఆర్ సీఎం అయినంకనే తెలంగాణలో అన్ని నియోజకవర్గాలతోపాటు కామారెడ్డి అభివృద్ధి చెందింది. రైతులకు, పేదలకు, మహిళలకు సంక్షేమ పథకాలు అందుతున్నయ్. ఇంత చేస్తున్నా ఏం అభివృద్ధి చేసిండ్రని అడిగే కాంగ్రెసోనికి, బీజేపోనికి సిగ్గుండాలె. రైతుబంధును బిచ్చం అని రేవంత్ రెడ్డి ఎగతాళి చేస్తుండు. రైతులను బిచ్చగాళ్లతో పోల్చిన రేవంత్‌రెడ్డికి



బుద్ధి చెప్పాలి. రైతు బంధుతో ప్రజాధనం వృథా అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి అంటున్నడు. వీళ్ల మాటలు చూస్తే ఏమనిపిస్తుంది..? పుసుక్కున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు మేలు చేసే పథకాలను తీసేసినా తీసేస్తరు. అయినా తెలంగాణ కాంగ్రెసోళ్లకు చేతగాక పక్క రాష్ట్రం నుంచి డీకే శివకుమార్ అనే నాయకుడిని తెచ్చుకుంటున్నరు. బక్క పలచని కేసీఆర్‌ను ఓడించనీకి పక్క రాష్ట్రపోడు కావాల్నట. మన రాష్ట్రంలో ఎన్నికలకు డీకే శివకుమార్ ఎందుకు..? రాహుల్‌గాంధీ ఎందుకు..? ప్రధాని మోదీ ఎందుకు..? అమిత్ షా ఎందుకు..?' అని ప్రశ్నించారు.'నవంబర్ 9న కేసీఆర్ నామినేషన్ వేసిన తర్వాత కామారెడ్డిలో భారీ బహిరంగ సభ జరుగనుంది. హనుమంతుడి గుడిలేని ఊరు ఉంటుందేమోగానీ, కేసీఆర్ పథకం లేని ఇల్లు లేదు. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి జీవిత బీమా సౌకర్యం కల్పిస్తం. తెల్ల రేషన్ కార్డుదారులందరికీ అన్నపూర్ణ స్కీమ్ కింద సన్న బియ్యం అందజేస్తం. అర్హూరాలైన ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద నెలకు రూ.3000 ఇస్తం' అని మంత్రి కేటీఆర్ చెప్పారు.తెలంగాణ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెసోనికి, బీజేపోనికి కర్రుకాల్చి వాతపెట్టాలి. కామారెడ్డిలో కేసీఆర్ గెలిస్తే ఇక్కడి భూముల ధరలు భారీగా పెరుగుతయ్. పరిశ్రమలు వస్తయ్. కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నదే నియోజకవర్గ అభివృద్ధికి. గంపన్న కోరిక మేరకే ఆయన ఇక్కడికి వస్తున్నరు. బీజేపోడు ఒకడు ఇక్కడి భూములు గుంజుకునేందుకే కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నడు అంటున్నడట. అసుంటి బేకార్‌గాళ్ల మాటలు నమ్మవద్దు. కేసీఆర్‌ను బంపర్ మెజారిటీతో గెలిపించి అలాంటోళ్లకు బుద్ధి చెప్పాలి. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలి' అని మంత్రి సూచించారు.

# కాంగ్రెస్ పార్టీకి ముద్దగోని రాజీనామా

**మంత్రి హరీష్ రావు సమక్షం లో బిఆర్ఎస్ పార్టీ లో చేరిక**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. తిరిగి గులాబీ గూటికి చేరుకున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు రామ్మోహన్ గౌడ్ బీఆర్ఎస్‌లోనే ఉండేవారు. అయితే ఆయనకు టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ, కాంగ్రెస్ పార్టీ కూడా ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. రామ్మోహన్ గౌడ్, ఆయన భార్య, కార్పొరేటర్ లక్ష్మీప్రసన్నలకు గులాబీ కండువా కప్పి మంత్రి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు. రామ్మోహన్ గౌడ్?తో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీలో చేరారు.



## సంపాదకీయం

### తెలుగు రాష్ట్రాల్లో
## హింసాత్మక రాజకీయాలు

భారత రాష్ట్ర సమితి ఎంపీ, దుబ్బాక నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డిపై రాజు అనే వ్యక్తి కత్తితో దాడి చేయడం సంచలనంగా మారింది. మొదట కారులో గజ్వేల్ ఆస్పత్రికి ఆ తర్వాత సికింద్రాబాద్ యశోదాకు తరలించారు. దాడి చేసిన వ్యక్తి కాంగ్రెస్ నుంచి బీజేపీకి వెళ్లిన వ్యక్తి అని మంత్రి మల్లారెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ కండువా వేసుకున్న ఫోటోను ట్వీట్ చేసిన మంత్రి కేటీఆర్ రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేశారు. కానీ ఆ ఫోటోలో ఉన్నది దాడి చేసిన వ్యక్తి కాదని.. తానేననిఓ వ్యక్తి మీడియాకు మొరపెట్టుకున్నారు. మంత్రి హరీష్ రావు రాజకీయ కుట్ర ఉందన్నారు. సీఎం కేసీఆర్ మరింత ముందుకు వెళ్లి తమను ఎదుర్కోలేక దాడులు చేస్తున్నరని.. ప్రజలంతా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నేతల స్పందనతో ఇది రాజకీయం అయిపోయింది. తెలంగాణలో నక్సలిజం ప్రభావం తగ్గిన తర్వాత సమస్యాత్మక నియోజకవర్గాలు తగ్గిపోయాయి. అటవీ ప్రాంతంలో ఉండే నియోజకవర్గాల్లో త్వరగా పోలింగ్ ముగిస్తున్నారు కానీ.. భారీ– బలగాల మధ్య రెండో విడత పోలింగ్ పెట్టాల్సిన పరిస్థితి కనిపించడం లేదు. అలాగే ఫ్యాక్షన్ ప్రభావిత నియోజకవర్గాలు లేదా.. రాజకీయ హత్యలు చేసుకునే నియోజకవర్గాలు కూడా లేవు. అంటే తెలంగామ ప్రశాంతమైన రాష్ట్రం. ఎన్నికలు చెదురుమదురు ఘటనలు తప్ప ప్రశాంతంగా జరిగిపోయే రాష్ట్రం. ఎన్నికల ప్రచారంలో గతంలో రాజకీయ ప్రత్యర్థులు దాడులు చేసుకున్న సందర్భాలు కూడా తక్కువే. అయితే హఠాత్తుగా ఇప్పుడు ఓ అభ్యర్థిపై కత్తితో దాడి చేయడం సంచలనంగా మారింది. ఆ వెంటనే బీఆర్ఎస్ రాజకీయ ఆరోపణలు చేయడంతో రాజకీయం అయిపోయింది. ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పై దాడి విషయంలో పోలీసులు నిందితుడి ఉద్దేశం ఏమిటో చెప్పలేదు. కానీ దాడి తర్వాత ఆ వ్యక్తిని ఎంపీ అనుచరులు తీవ్రంగా కొట్టడంతో ప్రాణాపాయ స్థితిలో పడ్డాయి. అతన్ని కూడా ఆస్పత్రికి తరలించారు. ఆ వ్యక్తి బ్యాక్ గ్రౌండ్ ను పోలీసులు పరిశీలించారు. పాత కేసుల గురించి స్పష్టత లేదు. కానీ తొమ్మిది మీడియా సంస్థల నుంచి పొందిన ఐడీ కార్డులు ఉన్నాయని చెబుతున్నారు. అలాగే మీడియా ప్రతినిధి పేరుతో రాజకీయ నాయకులతో దగ్గరకు వెళ్లి దిగిన ఫోటోలు ఉన్నాయి. బీజేపీ నేతలతో దిగిన ఫోటోలు ఉన్నాయి. కాంగ్రెస్ నేత వీహెచ్‌తో దిగిన ఫోటోలు ఉన్నాయని చెబుతున్నారు. అతను ఫలానా పార్టీకి చెందిన వాడని కానీ.. కుట్రతో చేశారని కానీపోలీసులు ఇంకా ఎలాంటి వివరాలు ప్రకటించలేదు. అయితే కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడి ఘటన జరిగిన వెంటనే బీఆర్ఎస్ నేతలు రాజకీయ పరమైన ఆరోపణలు చేశారు. ఇది ఎన్నికల సీజన్ కాబట్టి అది సహజమేనని అనుకుంటున్నారు. దుబ్బాక నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్న రఘునందన్ రావు తనపై కొంత మంది విమర్శలు చేయడంపై మండిపడ్డారు. పోలీసులు నిష్పాక్షిక విచారణ చేయాలన్నారు. బట్ట కాల్చి మీద వేస్తున్నారని మండిపడ్డారు. అదే సమయంలో కేటీఆర్ కాంగ్రెస్ కండువాతో ఉన్న ఫోటోను చూపించి రేవంత్ రెడ్డిపై చేసిన ఆరోపణల్ని .. ఆ ఫోటోలో వ్యక్తి ఖండించాడు. దాడి చేసిన వ్యక్తి కేటీఆర్ చూపించిన వ్యక్తి వేర్వేరని ఆ వ్యక్తి వీడియో రిలీజ్ చేశారు. ఈ దాడి ఘటన, అనంతరం జరిగిన పరిణామాలు, రాజకీయాలు ఏపీలో 2019 ఎన్నికలకు ముందు అప్పటి ప్రతిపక్ష నేత జగన్‌పై విశాఖ విమానాశ్రయంలో కోడికత్తితో జరిగిన దాడి కేసు జ్ఞప్తికి తెస్తుందని సోషల్ మీడియాలో ఎక్కువ మంది అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. జగన్ పై దాడి ఘటనలో నిజాలేమిటో కోర్టులో ఇంకా తేలలేదు. నిందితుడు ఇంకా జైల్లో ఉన్నాడు. కానీ కుట్ర లేదని ఎన్ఐఏ కోర్టుకు తెలిపింది. అయితే లోతైన విచారణ కావాలని సీఎం జగన్ హైకోర్టుకు వెళ్లారు. ప్రస్తుతానికి కింది కోర్టులో దీనిపై విచారణ ఆగింది. అయితే ఈ ఘటనపై దాడి జరిగినప్పటి నుండి ఇప్పటి వరకూ రాజకీయం జరుగుతూనే ఉంది. ఇది వైఎస్ జగన్ పై అప్పటి అధికారపక్షం అయిన టీడీపీ చేసిన హత్యాయత్నమని వైసీపీ.. సానుభూతి కోసం ఐ ప్యాక్ తో కలిసి జగన్ మోహన్ రెడ్డి ఆడిన నాటకం అని వైసీపీ ఆరోపణలు చేసుకుంటూనే ఉన్నాయి. ఎ పార్టీ సానుభూతిపరులు ఆయా పార్టీల వాదన నిజమని నమ్ముతున్నారు. కోర్టుల్లో మాత్రం తేలడంలేదు.

## సర్వతోముఖాభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ యాగం

**- కేసీఆర్ దంపతులతో యాగ సంకల్పం చేయించిన స్వరూపానందేంద్ర**
**- మూడు రోజులపాటు రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం**




ఎర్రవల్లి – ప్రభాత సూర్యుడు : తెలుగు రాష్ట్రాల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక యాగాన్ని తలపెట్టారు. విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాముల ఆధ్వర్యంలో బుధవారం యాగానికి అంకురార్పణ జరిగింది. రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగంగా దీనికి నామకరణం చేసారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్హౌస్ ఇందుకు వేదికగా నిలిచింది. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి ప్రత్యేకంగా విచ్చేసిన పండితుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఈ యాగం జరుగుతుంది. గోపూజ అనంతరం కేసీఆర్ దంపతులు యాగశాల ప్రవేశం చేసారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాసనతో యాగానికి అంకురార్పణ జరిగింది. కేసీఆర్ దంపతులు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామికి సాష్టాంగ నమస్కారం చేసి యాగంలో ఆసీనులయ్యారు.

గురు ఆజ్ఞ తీసుకుని యాగాన్ని ప్రారంభించారు. కేసీఆర్ దంపతులతో స్వరూపానందేంద్ర స్వామి యాగ సంకల్పం చెప్పించారు. విశాఖ శ్రీ శారదాపీఠ అధిష్టాన దైవం రాజశ్యామల అమ్మవారికి స్వరూపానందేంద్ర స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశ్యామల అమ్మవారిని వనదుర్గ అవతారంలో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యాగం నిర్విఘ్నంగా కొనసాగాలని ముక్కోటి దేవతలను ప్రార్ధిస్తూ అస్త్ర రాజార్చన, కర్కరీయ స్థాపన నిర్వహించారు.

యాగంలో పాల్గొనే పండితులు, రుత్విక్కులకు కేసీఆర్ దంపతులు దీక్షా వస్త్రాలను స్వయంగా అందించారు. అఖండ స్థాపన అనంతరం అగ్నిమథనం చేసి యాగశాలలో అగ్నిని ప్రతిష్టించారు. తెలుగు రాష్ట్రాలు సర్వతోముఖాభివృద్ధి చెందాలని, సస్యశ్యామలంగా కళకళలాడాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ యాగాన్ని తలపెట్టారని పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి తెలిపారు. రాజశ్యామల యాగం విశాఖ శ్రీ శారదాపీఠానికి ప్రత్యేకమని స్పష్టం చేసారు. యాగంలో రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్, ఎంపీ నామా నాగేశ్వర్ రావు, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి వేణుగోపాల చారి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.





### ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం
## ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా**

జగిత్యాల – ప్రభాత సూర్యుడు : ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ఉద్యోగులు నిర్భయంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం రోజున ఐడీవోసీ లోని సమావేశ మందిరంలో మాడల్ కోడ్,ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వివిటీ, విఎస్టీ, సహాయ ఖర్చుల టీమ్ లకు శిక్షణ తరగతి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధులను నిర్భయంగా, పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఉద్యోగులు ఎన్నికల కమీషన్ పరిధిలో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. నిర్ణీత సమయానికి నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఆయా టీమ్ లకు పలుమార్లు శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని, ఏమైనా సందేహాలు ఉంటే శిక్షణ తరగతుల సమయంలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక టీమ్ అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ అంశాన్ని వీడియో గ్రఫీ చేయాలని, నగదు, మద్యం రవాణా జరుగుతున్న దృష్ట్యా బార్డర్ చెక్ పోస్టుల వద్ద వాహనాల కదలికలను పరిశీలించి తనిఖీలు నిర్వహించాలని అన్నారు. అనధికారికంగా 50 వేల నగదు కన్న ఎక్కువ ఉంటే సీజ్ చేయాలని, ఆధారాలు లేని నగదు10 లక్షల కంటే ఎక్కువ ఉంటే ఇన్ కం టాక్స్ అధికారులకు తెలియజేయాలని అన్నారు. తనిఖీల్లో భాగంగా సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని అన్నారు. నిఘాను పటిస్టపరచాలని తెలిపారు. సి విజిల్ యాప్ ను ప్రతీ ఒక్కరు డౌన్ లోడ్ చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థి ఖర్చు 40 లక్షలు మించకూడదని, ఎక్కువ ఖర్చు అయిన యెడల డిస్ క్వాలిఫై అవుతారని తెలిపారు. పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులను ఎక్స్పెండిచర్ టీమ్ లు మూడు సార్లు తనిఖీ చేయాలని తెలిపారు. ప్రతీ అభ్యర్థికి షాడో రిజిస్టర్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఖర్చు చేసే మెటీరియల్ కు సంబంధించి ప్రతీ ఒక్క ఐటం కు రేటు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఫిక్స్ చేయడం జరిగిందని తెలిపారు. ప్రచారానికి సంబంధించిన కరపత్రం, పోస్టర్లు, ఫ్లెక్సీ లు, సోషల్ మీడియా, లోకల్ ఛానల్ వంటి వాటిలో ప్రచారం, ప్రింటింగ్ నిర్వహించే ముందు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి పొందాలని తెలిపారు. వివిధ పార్టీల వారు కరపత్రాలను పంపిణీ చేస్తున్నారని, వాటిపై ప్రింటర్, పబ్లిషర్, ప్రతుల సంఖ్య వంటివి ప్రచురించడం లేదని దృష్టికి వచ్చిందని, అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

అంతకుముందు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆడిట్ అధికారిణి స్వప్న మాట్లాడుతూ, నివేదికలు సక్రమంగా ప్రతీ టీమ్ నిర్వహించే విధంగా చూడాలని, రోజువారీ ఖర్చుల నివేదికలు క్రోడీకరించి పూర్తి సమాచారాన్ని ఎన్నికల కమీషన్ కు సమర్పించాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, మాస్టర్ శిక్షకులు తిరుపతి, సుధీర్, డిప్యూటీ సిఈఓ రఘువరన్, జిల్లా ఆడిట్ అధికారిణి సుజాత, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్.భీమ్ కుమార్, వివిధ టీమ్ ల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే
### మంత్రి గంగుల

కరీంనగర్ – ప్రభాత సూర్యుడు : కొత్తపల్లి లోని కుల సంఘాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మంత్రి గంగుల కమలాకర్ పాల్గొని మాట్లాడారు.రాష్ట్రం రాక ముందు తెలంగాణ పరిస్థితి ఎలా ఉండేదో..ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించుకోవాలి. నగరానికి కూతవేటు దూరంలోనే ఉన్న కొత్తపల్లి ని అభివృద్ధి చేయాలని ఎవరికి మనసు రాలేదు..నేడు కొత్తపల్లి ఎవరు ఊహించని రీతిలో అభివృద్ధి చేశాం. ఆనాటి నుండి ఈ రోజు వరకు పదవులు ఎన్ని వచ్చినా మీ మధ్యే ఉన్నా. నేడు కాళేశ్వరం నీళ్లతో తెలంగాణ సస్యశ్యామలం అయింది. మండుటెండల్లో మత్తళ్లు దుంకే పరిస్థితి వచ్చింది. భూమికి బరువయ్యే పంటలు పండుతున్నాయి. ఆనాడు 1956లో చేసిన తప్పు తో తెలంగాణ ను ఆంధ్రలో బలవంతంగా కలిపితే మన వనరులు దోచుకున్నారు. ఆ పరిస్థితి తో తెలంగాణ దోపిడీకి గురై..దరిద్రాన్ని అనుభవించాం. మళ్ళీ నేడు ఒక్క ఓటు తప్పు చేస్తే తెలంగాణ 50 ఏళ్ల వెనక్కి వెళ్లడంతో పాటు మన పిల్లల భవిష్యత్ అంధకారం అవుతుంది. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తో పాటు ఆంధ్ర నాయకులు బీజేపీ కాంగ్రెస్ రూపంలో మళ్ళీ వచ్చి హైదరాబాద్ లో మకాం వేశారు. ఎక్కడ చిన్న అవకాశం దొరికినా తెలంగాణ ను మళ్ళీ ఆంధ్రలో కలిపే ప్రయత్నం చేస్తున్నారు. హైదరాబాద్ సంపద దోచుకెళ్లాలని చూస్తున్నారు. 5 నెలల కాంగ్రెస్ పాలనకే కర్ణాటక లో ప్రజలు అల్లాడుతున్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని పాదయాత్ర చేస్తున్నారని అన్నారు.తెచ్చుకున్న తెలంగాణ దొంగల చేతిలో పెట్టకండి..ఢిల్లీలో బీజేపీ కష్టపడితే 5 సంవత్సరాలు మీ కోసం కష్టపడతా.నాపై పోటీ చేసిన నాయకులు ఎన్నికలప్పుడు తప్ప మళ్ళీ కనిపించిన పరిస్థితి లేదు..నేను ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉన్నా. ఆలోచించండి.రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే. భూకబ్జా దారులకు కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు ఇస్తున్నారు. ఎంపీగా గెలిపిస్తే ఒక్క రూపాయి నిధులు తేలేని పరిస్థితి అని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 25 కుల సంఘాలు గంగుల కమలాకర్‌కి రానున్న ఎన్నికల్లో మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ జమీలోద్దిన్, నాయకులు వాసాల రమేష్ తో పాటు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత ఆరోపణలతో కాంగ్రెస్ అధికారంలోకి రాదు రాబోదు


**- మంత్రి నిరంజన్ రెడ్డి**



హైదరాబాద్ – ప్రభాత సూర్యుడు : తెలంగాణ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సాట్స్ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రైతులు బిచ్చగాళ్లలా కనిపిస్తున్నారా. కొల్లాపూర్ సభలో కాంగ్రెస్ వ్యాఖ్యలు హస్యాస్పదం, గర్హనీయమని ఆరోపించారు. కృష్ణా నీళ్లను కిందకు పంపి పాలమూరును ఎండబెట్టింది మీరు. ఎత్తిపోసి రైతుల పొలాలకు కంపించింది బీఆర్ఎస్ పార్టీ. రైతుబంధు, రైతుభీమా పథకాలు ప్రపంచంలోనే అత్యుత్తమమైనవని అంతర్జాతీయ సంస్థలు ప్రశంసలు కురిపించాయి. రైతుబంధు బిక్షం అని కాంగ్రెస్ చెబుతున్నది.కాంగ్రెస్ పాలనలో రైతులు అప్పుంటే ఇంటికి వెళ్లి తలుపులు పీక్కోని వచ్చేదని అన్నారు. దేశంలో, ప్రపంచంలో నేరుగా రైతుల ఖాతాల్లో రైతుబంధు పథకం ద్వారా ఎకరానికి ఏడాదికి రూ.10 వేల చొప్పున ఇప్పటి వరకు 11 విడతలలో రూ.72 వేల 815 కోట్లు జమచేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. రైతు భీమా పథకం ద్వారా ఇప్పటివరకు 1,11,320 మంది రైతు కుటుంబాలకు రూ. 5,566 కోట్ల భీమా పరిహారం అందేలా చేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. రైతుబంధు, రైతుభీమా పథకాలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడ కూడా తెలంగాణ తరహా పథకాలు లేవు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఈనాటి వరకు రూ. లక్షా 33 వేల కోట్లతో, 722.92 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించింది తెలంగాణ ప్రభుత్వం. అలాగే ధాన్యం కాకుండా రూ.11,439.06 కోట్లతో ఇతర పంటల సేకరించింది. రూ. 5349 కోట్లతో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పునరుద్ధరించి, 8.93 టిఎంసి ల సామర్థ్యంతో 15.05 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగిందని అన్నారు. రాహుల్ గాంధీ నియోజకవర్గానికి ఒక సభ పెట్టినా తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాదు. నిందారోపణలు, వ్యక్తిగత ఆరోపణలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదు రాబోదు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి రాహుల్ గాంధీకి కనిపించడం లేదా. ఒక జాతీయ పార్టీ నేతగా రాహుల్ మాట్లాడాల్సిన మాటలేనా అని నిలదీసారు.

## మంచాల మండలంలోని మనోహరబాద్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**- మల్ రెడ్డి రంగారెడ్డి**



**మంచాల - ప్రభాత సూర్యుడు :** మంచాల మండలంలోని మనోహారాబాద్ గ్రామం నుండి వివిధ పార్టీల నుండి అనేకమంది నాయకులు భారీ ఎత్తున టిపిసిసి ఉపాధ్యక్షులు మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు బి నందకిషోర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలలో తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుస్తూ మల్ రెడ్డి రంగారెడ్డి గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలని ఇబ్రహీంపట్నం గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని తెలిపారు.కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి భూపతి గల మైపాల్ ఈగల యాదయ్య, ఈగల రవి, పెర్క సత్తయ్య, పెర్క భూపాల్, హనుమండ్ల వెంకటయ్య, ఈగల సత్తయ్య, ఈగల కృష్ణ, రాజు, మధు, గోపాల్, శివ, రమేష్,ప్రకాష్, అభిలాష్,చందు,వంశీ,పరమేష్,వెంకటేష్,శ్రీకాంత్,మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంచి రెడ్డికే నా మద్దతు

**- మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు**



**ఇబ్రహీం పట్నం - ప్రభాత సూర్యుడు :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ను అద్దంలా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికే నా మద్దతు అని మాజీ ఎమ్మెల్యే కొండిగారి రాములు తెలిపారు.నియోజకవర్గంలో ఏ గ్రామానికి వెళ్ళిన 24గంటల విద్యుత్,రోడ్లు, మిషన్ భగీరథ ద్వార త్రాగునీరు. నీరుపేదకుటుంబంలోని ఆడబిడ్డకు కళ్యాణలక్ష్మీ, షాది ముబారక్, దళిత బంధు, రైతు బందులాంటి అత్భుత పథకాలు ఉన్నాయని, ఈ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలు తీర్చే వ్యక్తి కిషన్ రెడ్డినేనని, ప్రజలు కోరేది అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలకు చేరవేశారని తెలిపారు. ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసిన మంచిరెడ్డి కిషన్ రెడ్డి గెలుపును ఎవ్వరు ఆపలేరని అన్నారు.నియోజకవర్గంను అన్నీ విధాలుగా అభివృద్ధి చేసి ప్రజల గుండెల్లో ఎప్పుడో గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి,వార్డు ఇంచ్చార్జ్ ఆకుల సురేష్,కౌన్సిలర్ మోహన్ నాయక్,బిఆర్ఏస్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యువ నాయకులు జెర్కొని రాజు,సీనియర్ నాయకులు వేణు గోపాల్, మల్లేష్ యాదవ్,మాజీ కౌన్సిలర్ శంఖర్ నాయక్ వినోద్, వార్డు అధ్యక్షులు కొండిగారి త్రిలోక్ కుమార్, రాందాస్,శ్రీకాంత్ యాదవ్ మల్లేష్, దయాచారి, వేంకటేష్, ఆకుల నర్సింగ్, రవి, కుమార్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంచిరెడ్డి కిషన్ రెడ్డిని ఓడించడం ఎవరి తరం కాదు


**- ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మండల గోపాల్**

**యాచారం - ప్రభాత సూర్యుడు :** యాచారం మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో బుధవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు గడపగడప ప్రచారం చేయడం జరిగింది. గ్రామంలో కారు గుర్తుకు మంచి స్పందన ఉందని. ఈ సందర్భంగా మండలి గోపాలు మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి ఎన్నికల మేనిఫెస్టో.2023 ప్రజల్లో మంచి స్పందన లభించింది. చెప్పేదే చేస్తారు. చేసేదే చెప్తారు. మాట ప్రజల్లో ఉంది. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా లబ్ధి చేకూరిందని తెలియజేశారు. ముఖ్యంగా వృద్ధులు వికలాంగులు వితంతులో కచ్చితంగా మా పెద్దకొడుకు అనే రీతిలో వాళ్ళ మనసులో మాట తెలియపరుస్తున్నారు. అయ్యావా రిగూడెంలో బిఆర్ఎస్ పార్టీ మంచిరెడ్డి కిషన్ గెలుపు కోసం గ్రామస్తులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వనం కిరణ్ కుమార్. ప్రధాన కార్యదర్శి సభావాత్ లక్ష్మణ్ . బానావత్ రాజు నాయక్. సభావాత్ కిషన్. సీనియర్ నాయకులు నక్క మహేందర్ యాదవ్. నక్క వెంకటేష్. సామ కృష్ణ. సభావత్ వినోద్. కంది కంటి పాండు. కొప్పు కిషన్.పసుపుల రమేష్. సాటు రాజు. వలవోతు మహేష్ పసులాది కర్ణాకర్ రెడ్డి. మండలి ప్రహ్లాద. కొప్పు నరసింహ.కొప్పు నరేష్. కొప్పు కిట్టు కొప్పు చందు. కొప్పు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ రావాలి

**- మున్సిపాలిటీ కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు**
**-మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, పేదల బ్రతుకులు బాగుపడతాయని మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొత్తపల్లి జైపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల, కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, కౌన్సిలర్ సిద్దేంకి కృష్ణారెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ గంట శ్రీనివాస్ రెడ్డి, యువజన నాయకుడు పాలడుగు నాగార్జునతో పాటు సుమారు ఐదు వందల మందితో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని మల్ రెడ్డి రంగారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..కేసీఆర్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో తెలంగాణలో అభివృద్ధి, ప్రజలకు చేసింది ఏమి లేదని ప్రతి పేదవాడికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తానని చెప్పి కేసీఆర్ మాట తప్పాడని, కొత్త రేషన్ కార్డులు ఇప్పటి వరకు ఇచ్చింది లేదని విమర్శించారు. పేద ప్రజలు బాగుపడాలి అన్నా, తెలంగాణ అభివృద్ధి చెందాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ తోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో గెలుపు ఖాయమైందని మల్ రెడ్డి అన్నారు. సిద్దెంకి కృష్ణారెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఇక్కడ 15 సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని అభివృద్ధి కోసం నిధులు అడిగితే విస్మరించే వారని తెలిపారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ఇందిరమ్మ రాజ్యం రావాలని కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని మల్ రెడ్డి మాటిచ్చారని అన్నారు. పేద ప్రజలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు చల్లూరి మురళీధర్ రెడ్డి, కందాడి అనుపమ సుప్రసేనారెడ్డి, పసుల రాజేందర్ ముదిరాజ్, పండుగల జయశ్రీ రాజు, బొర్ర అనురాధ సురేష్ , నాయకులు కృష్ణారెడ్డి,భాస్కర్ చారి, శేఖర్ రెడ్డి, కార్యకర్తలు భారీ ఎతున్న పాల్గొన్నారు.



## ప్రతి గ్రామంలో
# బిఆర్ఎస్ పార్టీ విజయాన్ని కోరుకుంటున్నారు

**- మాజీ జెడ్పిటిసి కందుకూరు రామచంద్రయ్య**
**- బీసీ సెల్ మండల అధ్యక్షులు సంఘం రాజు**



**యాచారం - ప్రభాత సూర్యుడు:** యాచారం మండలం పరిధిలోని నానక్ నగర్ గ్రామం అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మూడవ రోజు నానక్ నగర్ గ్రామంలో గడప గడపకు వెళ్లి కెసిఆర్ మంచి రెడ్డి కిషన్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్య పరుస్తూ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత మంచి రెడ్డి కిషన్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేస్తూ. పభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు రాబోయే రోజుల్లో అమలు చేయబోయే మానిఫెస్టో పథకాలను ప్రజలకు వివరిస్తూ మరో సారి కారు గుర్తుకు ఓటు వేసి కిషన్ రెడ్డిని భారీ మెజారిటితో గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పలి నర్సిహ్మ , కార్యదర్శి శ్రీశైలం, యూత్ అధ్యక్షుడు కె సాయి కిరణ్, డీ జంగయ్య కే, శ్రీను. పెద్ద జంగయ్య, జోగు నారాయణ, తాండ్ర యాదయ్య , దండుక రవీందర్ , నరసింహ, జోగు జంగయ్య, జోగు పాపయ్య ,తిరువాయిపేట రాజు, దంతుక శేఖర్, పార యాదయ్య, బైకని శ్రీను, సంఘం బుగ్గ రాములు, బైకని పెద్ద సాయిలు, జో యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదే

**-నల్ల మల్ల ముద్దు బిడ్డ డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి ఓటు వేసి గెలిపించాలి**
**- ఆరు గ్యారంటీ లు అమలు చేస్తాము**

**నాగర్ కర్నూల్ -ప్రభాత సూర్యుడు :** వచ్చే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీదే. అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు నాగర్ కర్నూల్‌జిల్లా లోని లింగాల మండలంలో రాయవరం, క్యాంప్ రాయవరం, ధారరం, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గ్రామ గ్రామాన ముమ్మరంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గ్రామాలలో ఏలాంటి అభివృధి చేయలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయటం జరిగింది. ఇప్పటి వరకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. బిసి బందు రాలేదు,మైనార్టీ బందు రాలేదు, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన వెంటనే అభివృద్ధి పనులు చేస్తమని అన్నారు. చీకటి చెరువు. చిన్న వాగు, పెద్దవాగు,ల పై బీడ్జ్ వేస్తామని.ఇల్లు లేని ప్రతి లబ్ది దారునికి ఇల్లు నిర్మాణం. కాంగ్రెస్ 6 గ్యారంటీలు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం,చేయూత, అధిస్తమని అన్నారు. తెలంగాణాలో ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి కాంగ్రెస్ తల్లి కానుక,లక్ష రూపాయల నగదుతో పాటు తులం బంగారం , కే ఎల్ ఐ కాలువ మంజూరు చెస్తమని అన్నారు. రాయవరం, వడ్డెరాయవరం గ్రామాలలో గువ్వల బాలరాజు పోడు భూములకు పట్టాలు× ఇస్తా అని చెప్పి రైతుల పొట్ట కొట్టాడు,నువ్వు చేస్తానన్న అభివృద్ధి నీకు 10 సంవత్సరాల లో గుర్తుకు రాలేదా బాలరాజు, నీకు తెలిసింది మూడే మూడు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలను మభ్యపెట్టడం వారికి అభివృద్ధి చేస్తానని చెప్పి మోసం చేయడం కొట్టడం, తిట్టడం, బెదిరించడం తప్పు మరొకటి తెలియదు, నా అచ్చంపేట ప్రజలారా మేలుకోండి.కాంగ్రెస్ పార్టీ మాటిచ్చిందో నెరవేరుస్తుంది. ఈ కర్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రంగినేని శ్రీనివాస్ రావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, వైస్ ఎంపిపి నారాయణ గౌడ్, భగ్యమ్మా, మైపాల్ రెడ్డి, డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కోయాల శ్రీనివాసులు, యూత్ మండల అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మాజీ వైస్ ఎంపిపి కిషన్ నాయక్, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొండల్ రావు, మాజీ సర్పంచ్ మల్లయ్య, లక్ష్మణ్ నాయక్, జ్ఞానేశ్వర్ రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబెర్స్ షఫీ, అడ్వకేట్ రాజేందర్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.





Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215